

తెలుగు మలేషియా సంఘంతో ఒప్పందం చేసుకుంటున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వీసీ నిత్యానందరావు, రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు, తదితరులు

# మలేషియా తెలుగు సంఘంతో ఒప్పందం

- తెలుగు భాషకు, సంస్కృతికి మలేషియాలో పెద్దపీట
- మలేషియా పర్యటనలో తెలుగు వర్సిటీ వీసీ నిత్యానందరావు, రిజిస్ట్రార్ హనుమంతరావు

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 26: మలేషియాలో స్థిరపడిన తెలుగు ప్రజలు ఆర్థికంగా, విద్యాత్మకంగా, సంఘటిత శక్తిగా ఎదిగి బలమైన వర్గంగా రూపుదాల్చడం హర్షించదగిన విషయమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెల్దండ నిత్యానందరావు అన్నారు. మలేషియాలోని రవాంగ్ పట్టణంలో జరిగిన సమావేశంలో తెలుగు మలేషియా సంఘం(టీఏఎం)తో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విద్యాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వీసీ నిత్యానందరావు గురువారం తెలిపారు. తెలుగు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావుతో మలేషియా పర్యటనలోఉన్న నిత్యానందరావు మాట్లాడుతూ.. ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి నాలుగు తరాల క్రితం బతుకుదెరువు కోసం మలేషియాకు వలసవెళ్లి స్థిరపడిన తెలుగు ప్రజలు తమ మూలాలను గుర్తుంచుకుంటూ తెలుగు భాషపోతే తెలుగు అస్థిత్వం పోయినట్లే అన్న ఆవేదనతో మదిని సోమనాయుడు, డీవీ శ్రీరాములు, అప్పల నాయుడు చేసిన కృషిని వారు ప్రశంసించారు. ప్రసిద్ధ వైద్యులు అచ్చ య్యకుమార్ నేతృత్వంలో తెలుగు అకాడమీ పేరుతో విశాల భవన సముదాయాన్ని నిర్మించారని తెలిపారు. ఆ భవనంలో తెలుగు సంస్కృతి ఆచార వ్యవహారాలు ప్రతిబింబించేలా పండుగలు, సమ్మేళనాలు, సమావేశాలు చేపట్టడం హర్షించదగిన విషయమన్నారు. నూతన తరానికి తెలుగు భాష నేర్పడం తెలుగుప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవడంలో తెలుగు విశ్వవిద్యాలయంతో చేసుకున్న ఒప్పందం ఎంతగానో తోడ్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు భాషలో సర్టిఫికెట్ కోర్సు, డిప్లొమా కోర్సులకు ఒక సంవత్సరానికి పరిమితం కాకుండా ఏకంగా నాలుగు ఏళ్ళ పాటు ఒప్పందం చేసుకోవడం జరిగిందని.. ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. తెలుగు మలేషియా సంఘం అధ్యక్షుడు డాక్టర్ వెంకట ప్రతాప్, ఉపాధ్యక్షులు సత్తయ్య, సుధాకర్‌నాయుడు, సురేశ్ నాయుడు, ప్రముఖ వైద్యులు అచ్చయ్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌కాయిస్ సేవలు అభినందనీయం

## కేంద్ర భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ మంత్రి డా.జితేంద్రసింగ్



సదస్సులో మాట్లాడుతున్న మంత్రి డా.జితేంద్రసింగ్

దుండిగల్, డిసెంబర్ 26 : హిందూ మహాసముద్ర తీర ప్రాంత దేశాలతో పాటు భారతదేశానికి ఇన్‌కాయిస్(భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం)నాణ్యమైన సేవలు అందించడం అభినందనీయమని, ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్-2047 విధానానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుందని కేంద్ర భూశాస్త్రాల మంత్రిత్వ (మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్స్) శాఖ మంత్రి డా.జితేంద్ర సింగ్ అన్నారు. సునామి సంభవించి గురువారం నాటికి 20 ఏండ్లు పూర్తైన సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్ సమీపంలోని ఇన్‌కాయిస్‌లో గురువారం మేధోమధనం సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రపంచంలో కనివిని ఎరుగని విపత్తుగా 2004లో సంభవించిన సునామి నిలుస్తుందన్నారు. సునామీలను అధ్యయనం చేయడానికి కేంద్రప్రభుత్వ భూ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఇన్‌కాయిస్‌లోని సునామి ముందస్తు హెచ్చరికల కేంద్రం ప్రపంచంలోని తీరప్రాంతప్రజలకు దిక్సూచిగా మారడం గర్వకారణంగా ఉందన్నారు. సముద్రంలో సంభవించే సునామి/తుఫాన్‌లను ముందుగానే గుర్తించడం, సమాచారాన్ని అటు తీరప్రాంత ప్రజలకు, ప్రభుత్వాలకు సెకన్ల వ్యవధిలోనే చేరవేస్తూ ఖచ్చితమైన సమాచారం అందించడం పట్ల అభినందనలు తెలియజేశారు. భవిష్యత్‌లోనూ మరిన్నీ మెరుగైన సేవలు అందించాలని అభిలషించడంతో పాటు ఇటువంటి కార్యక్రమాలను ఇన్‌కాయిస్ నిర్వహించడం ప్రధాని వికసిత్ భారత్‌కు ఉపయోగపడుతుందన్నారు. అంతకు ముందు ఆయన ఇన్‌కాయిస్ ఆధ్వర్యంలో సునామి ఎప్పుడు సంభవించినా ఎదుర్కొనేందుకు సిద్ధమైన ఒడిశాలోని 26 తీరప్రాంత గ్రామాల ప్రెసిడెంట్లకు యునెస్కో గుర్తింపు పొందిన ప్రశంసా పత్రాలు అందజేశారు. అదే విధంగా అగ్నిపర్వతాల్లో సంభవించే సునామిలను గుర్తించే ల్యాబ్‌ను కేంద్రమంత్రి ఆవిష్కరించారు. నేవి ఏరియాలో ప్రయాణించే షిప్‌లకు సునామి సమాచారాన్ని చేరవేసే సాంకేతికతను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ సెక్రటరీ డా.రవిచంద్రన్, ఇన్‌కాయిస్ డైరెక్టర్ బాలకృష్ణన్ నాయర్, ఒడిశా స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.కమల్ లోచన్ మిశ్రా, ఇస్రో మాజీ డైరెక్టర్ అటామిక్ ఎనర్జీ రెగ్యూలేటర్ బోర్డుమెంబర్ డా.రాధాకృష్ణన్, ఇంటర్ గవర్నమెంట్ ఓషనోగ్రాఫిక్ కమిషన్ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ విధార్ హెల్గేసన్, ఇన్‌కాయిస్ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజీవీబీ బ్యాంకులన్నీ

### తెలంగాణలో ఇక 928 శాఖలు ..

# తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం




వివరాలు వెల్లడిస్తున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ శోభ

- విలీనం నేపథ్యంలో బ్యాంకింగ్ సేవలకు 28 నుంచి 31 వరకు అంతరాయం
- ఏపీజీవీబీ పాత చెక్కులు, డీడీలు 31 వరకు చెల్లింపులకు అవకాశం..
- జనవరి 1 నుంచి అన్ని సేవలు అందుబాటులోకి..
- వివరాలు వెల్లడించిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ శోభ

అంబర్‌పేట, డిసెంబర్ 26 : వచ్చే జనవరి ఒకటో తేదీ నుంచి తెలంగాణలో ఉన్న ఏపీజీవీబీ బ్యాంకు శాఖలన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనమవుతున్నాయని తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ వై.శోభ తెలిపారు. గ్రామీణ బ్యాంకులను పటిష్టపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్రం-ఒక గ్రామీణ బ్యాంకు అనే ప్రతిపాదనను తీసుకొచ్చిందన్నారు. ఈ మేరకు గురువారం నల్లకుంటలోని బ్యాంకు కేంద్ర కార్యాలయంలో జీఎం ఆపరేషన్స్ తమ్మన సుధాకర్, జీఎం అడ్మిన్ టి.చంద్రశేఖర్, జీఎం ఐటీ కె.లక్ష్మి, జీఎం విజిలెన్స్ టి.భారతి తయార్, జీఎం కంప్లీయన్స్ డి.రమేశ్, ఏజీఎం పర్సనల్ సుశాంత్‌కుమార్‌తో కలిసి చైర్మన్ శోభ విలీననానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు అందిస్తున్నదన్నారు. ఏపీజీవీబీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 771 శాఖల్లో సేవలందిస్తున్నదని చెప్పారు. విలీనం తర్వాత తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం 435 శాఖలతో రూ.30వేల కోట్ల వ్యాపారం కలిగి 18 జిల్లాల్లో సేవలందిస్తున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు.. విలీనం తర్వాత 928 శాఖలు, రూ.70వేల కోట్ల వ్యాపారం విలువ కలిగి దేశంలోని అతి పెద్ద గ్రామీణ బ్యాంకుల్లో ఒకటిగా నిలువనుందని పేర్కొన్నారు. విలీనం కారణంగా బ్యాంకు కార్యకలాపాలు, ఆన్‌లైన్ సేవలైన యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఖాతాదారుల సేవా కేంద్రాల్లో లభించే అన్ని బ్యాంకింగ్ సేవలకు ఈ నెల 28 నుంచి 31 వరకు అంతరాయం కలుగుతుందని, ఖాతాదారులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు. అయితే ఖాతాదారుల అవసరాల దృష్ట్యా ఈ నెల 30, 31వ తేదీల్లో అత్యవసర పరిస్థితుల్లో రూ.5వేల వరకు నగదు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటును కల్పిస్తున్నామని వెల్లడించారు. జనవరి ఒకటో తేదీ నుంచి తిరిగి అన్ని రకాల సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏపీజీవీబీ శాఖలకు చెందిన ఖాతాదారులు వారి ఏటీఎం కార్డులు మార్చుకొనుటకు, యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవల్లో తిరిగి నమోదు చేసుకొనుటకు జనవరి ఒకటో తేదీ నుంచి వారి బ్యాంకులను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. మొబైల్ బ్యాంకింగ్ ఖాతాదారులు ప్లేస్టోర్ లేదా ఆపిల్ స్టోర్ నుంచి మొబైల్ బ్యాంకింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవల కోసం బ్యాంకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఏపీజీవీబీ ఖాతాదారుల వద్ద ఇప్పటికే ఉన్న పాత చెక్కులు, డీడీలు ఈ నెల 31 వరకు చెల్లింపులకు క్లియరింగ్ సేవలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. చెక్ బుక్ ఉన్న ఏపీజీవీబీ ఖాతాదారులు వారి చిరునామాకు నూతన చెక్ బుక్కులు పోస్టు ద్వారా పంపబడతాయని, వీటిని జనవరి ఒకటో తేదీ నుంచి వినియోగించుకోవచ్చన్నారు. ఈ మార్పుతో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని ఆశిస్తున్నట్లు వివరించారు.

# సమస్యల పరిష్కారానికి ఉద్యమం ఉధృతం



తెలంగాణ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఉపాధ్యాయులు

- ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాలల సీఆర్‌టీలను రెగ్యులరైజ్ చేయాలి
- టీపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

చిక్కడపల్లి, డిసెంబర్ 26: ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాలల సీఆర్‌టీలను రెగ్యులరైజ్ చేయాలని పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్, వన్నెబోయిన తిరుపతిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయునులు, గిరిజన ఆశ్రమ పాఠశాలల సీఆర్‌టీల పరిష్కారం కోసం గురువారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్లు లక్ష్మీనారాయణ, వెంకటయ్య, పద్మ, కాశీం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిలు హాజరై ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనిల్‌కుమార్, తిరుపతిలు మాట్లాడుతూ.. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 20 సంవత్సరాలుగా విద్యారంగానికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిలో వెట్టి చాకిరీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీం కోర్టు తీర్పు కూడా అమలు చేయడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్‌ఎస్‌ఏ)లో పనిచేస్తున్న కేజీబీవీ, యూఆర్‌ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు (సీఆర్‌టీ) తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 10 నుంచి సమ్మె బాటపట్టారని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పదించడం లేదని మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో టీపీటీఎఫ్ నాయకులు మహేందర్ రెడ్డి, నారాయణమ్మ, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, లక్ష్మయ్య యాదవ్, రాజు, భుజంగరావు, రమేశ్, కవిత, విజయ్, రమేశ్, రాజయ్య, పద్మ, హనుమాండ్ల, రాజేందర్, రాంచంద్రం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# వేధిస్తున్నాడనే చంపేశారు..

## భర్తను హత్యచేసిన కేసులో భార్యతోపాటు ఆమె అక్క అరెస్ట్



మృతుడు ముంతాజ్ ఆలం(ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 26: ఇంట్లో నిత్యం భర్త గొడవపడుతుండటంతోపాటు వేధిస్తుండడంతోనే భార్య, తన సోదరితో కలిసి ఆయనను హత్య చేసింది. ఈ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నరేందర్ వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన ముంతాజ్ ఆలం(40), రౌషన్ కటూన్ భార్యాభర్తలు. వీరు బతుకుదెరువు కోసం ఉడ్డెంగడ్డకు వచ్చి నివసిస్తున్నారు. ముంతాజ్ ఆలం స్థానింగా చికెన్ సెంటర్‌లో పని చేస్తున్నాడు. మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా భార్యను నిత్యం చితకబాదేవాడు. ఈ విషయాన్ని రౌషన్ కటూన్.. తన అక్క రవినబీబీకి తెలిపింది. ఇద్దరు కలిసి ముంతాజ్‌ను హత్య చేయాలని పథకం పన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 20న రాత్రి ఫుల్‌గా మద్యం సేవించి వచ్చిన ముంతాజ్ ఆలంను ఇద్దరు కలిసి నవారు తాడుతో అతడి గొంతుకు బిగించి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశారు. అనంతరం ఎవరికి అనుమానం రాకుండా నవారు తాడుతో కాళ్లు, చేతులు కట్టి ఒక సంచిలో కుక్కి.. 21న తెల్లవారుజామున గుర్తు తెలియని ఆటోలో మృతదేహాన్ని తీసుకువెళ్లి లక్ష్మీగూడ చౌరస్తా హ్యాపీ వైన్స్ ఎదురుగా ఉన్న డ్రైనేజీ కాలువలో పడేశారు. ఈ నెల 24న అక్కడ విధులు నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీ పుటేజీల ఆధారంగా నిందితులు రౌషన్ కటూన్‌తోపాటు ఆమె అక్కను అరెస్ట్ చేశారు.



గురువారం సాయంత్రం ఎల్‌వీ ప్రసాద్ దవాఖాన రహదారిలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి



వెంకట రమణారెడ్డి (ఫైల్)

శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 : ఔటర్ సర్వీస్‌రోడ్డుపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలకు గురై దవాఖానలో చికిత్స పొందుతున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి చెందాడు. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 22న రాత్రి 1.30 గంటలకు నానక్‌రాంగూడ టోల్‌గేట్ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్‌రోడ్డుపై సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వెంకటరమణారెడ్డి(26), బీటెక్ విద్యార్థిని శివానీలు బైక్‌పై వెళ్తుండగా వేగంగా వచ్చిన స్కోడాకారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శివానీ అక్కడికక్కడే మృతి చెందగా వెంకటరమణారెడ్డికి తీవ్ర గాయాలు కాగా.. మదీనగూడలో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడిది కామారెడ్డి నిజాంసాగర్. ఈ మేరకు పోలీసులు వెంకటరమణారెడ్డి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించి.. కేసు దర్యాప్తు చేపడుతున్నారు. కాగా వేగంగా కారు నడిపి ప్రమాదానికి కారణమైన నగరంలోని ఓ ప్రముఖ డాక్టర్ కుమారుడు శ్రీకాలేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

## ప్రైవేటు బస్సు ఢీకొని యువకుడు ..



నల్ల గణేశ్(ఫైల్)

శామీర్‌పేట, డిసెంబర్ 26 : ప్రైవేటు కంపెనీ బస్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... మూడుచింతలపల్లి మండలం, కొల్తూర్ గ్రామానికి చెందిన నల్ల గణేశ్(23) జగ్గంగూడలోని ఆల్ఫామెడ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం పని ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళ్తుండగా కేశవరం శివారు ప్రాంతం వద్దకు రాగానే ప్రైవేటు కంపెనీకి చెందిన బస్సు( టీఎస్07 యూఈ8562) ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన యువకుడిని ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యువతి ఆత్మహత్య కేసులో.. నిందితుడు అరెస్ట్



శివరాత్రి నిఖిల్ (ఫైల్)

జవహర్‌నగర్, డిసెంబర్ 26: యువతి ఆత్మహత్యకు కారకుడైన నిందితుడిని జవహర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... దమ్మాయిగూడ, న్యూ భవానీనగర్‌లో నివాసం ఉండే పొనగంటి తానేశ్ కూతురు పూర్ణిమ(19) ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. అదే కాలనీలో నివాసముండే యువకుడు శివరాత్రి నిఖిల్ కూలీ పనులు చేస్తున్నాడు. కాగా... యువతి పూర్ణిమతో నిఖిల్‌కు పరిచయం ఏర్పడి..అది కాస్తా ప్రేమగా మారడంతో ఫోన్‌లో ఇద్దరూ ఛాటింగ్ చేసుకునేవారు. ఇటీవల పూర్ణిమ తనతో మాట్లాడవద్దని చెప్పిన వినకుండా నిఖిల్ వేధింపులకు పాల్పడుతున్నాడు. రోజు రోజుకు వేధింపులు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్తాపం చెందిన పూర్ణిమ ఈ నెల 24న బాత్రూంలో యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు 4 బృందాలుగా ఏర్పడి 24గంటల్లోనే నిందితుడు శివరాత్రి నిఖిల్‌ను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## హుక్కా సెంటర్‌పై దాడి.. నలుగురి అరెస్ట్

సైదాబాద్, డిసెంబర్ 26: మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా కొనసాగుతున్న హుక్కా సెంటర్‌పై స్థానిక పోలీసులు దాడిచేసి నలుగురిని అరెస్ట్ చేశారు. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం... మలక్‌పేట పీవీఆర్ మాల్ సమీపంలో కేఫ్ బ్లాక్ స్పాట్ పేరుతో అక్రమంగా హుక్కా సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఆ సెంటర్‌పై దాడి చేశారు. బిహార్ రాష్ట్రానికి చెందిన చోటిపాలిలో నిషేధించిన హుక్కా పదార్థాన్ని విక్రయిస్తున్నట్లు గుర్తించారు. సెంటర్ నలుగురు నిర్వాహకులు మహ్మద్ అజీమ్, ఎతేషామ్ మెహదీ, అజాన్ మోహదీ, అస్లాం హల్గోర్‌లను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి హుక్కా సామగ్రిని స్వాధీన పర్చుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## నక్షత్ర తాబేళ్ల స్మగ్లర్లకు రిమాండ్



సిటీబ్యూరో, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): నక్షత్ర తాబేళ్ల స్మగ్లర్లు సిరాజ్ అహ్మద్, షేక్ జానీలను ఫారెస్ట్ అధికారులు గురువారం రిమాండ్‌కు తరలించారు. హైదరాబాద్ ఈస్ట్ ఎఫ్ఆర్ఓ అరుణ కథనం ప్రకారం...మలక్‌పేట ప్రాంతానికి చెందిన సిరాజ్ అహ్మద్ అటవీ చట్టాలకు విరుద్ధంగా అరుదైన నక్షత్ర తాబేళ్లను ఇతర ప్రాంతాల నుంచి నగరానికి స్మగ్లింగ్ చేస్తున్నాడు. ఇతడి వద్ద నుంచి పీర్జాదిగూడకు చెందిన షేక్ జానీ తాబేళ్లను కొనుగోలు చేసి ప్రజలకు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి పోలీసులు.. ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో వారు నిందితులను అరెస్ట్ చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు.

## టీవీ5 యాంకర్ సింధూర శివపై ఫిర్యాదు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ) : న్యాయస్థానానికి చెందిన వెబ్‌సైట్లోకి చొరబడి కాపీరైట్‌ను ఉల్లంఘించారని, న్యాయవ్యవస్థ ప్రతిష్టతో పాటు న్యాయవాదుల అస్తిత్వాన్ని కించపరిచే విధంగా యూట్యూబ్‌లో పోస్టులు పెట్టారని టీవీ5 యాంకర్ సింధూరశివపై న్యాయవాది రామారావు ఇమ్మానేని గురువారం సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీవీ5 చైర్మన్ బీఆర్.నాయుడు, మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని రవీంద్రనాథ్‌ల పేర్లను సైతం ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 17న వ్యాయ వ్యవస్థపై. న్యాయవాదులపై, న్యాయమూర్తిపై తీవ్రస్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో వివరించారు. విద్వేషపూరితంగా వ్యంగ్యంగా వ్యాఖ్యలు సామాజిక మాధ్యమంలో పోస్టులు చేసినట్టు వీడియో క్లిప్పింగ్ ఆధారాలను పోలీసులకు సమర్పించారు. వార్తా సంస్థల ముసుగులో అప్రదిష్టపాలు చేసేవిధంగా వార్తల్ని పోస్టు చేయడంపై ఫిర్యాదు చేశారు.


# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

### CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

### VEHICLES FOR SALE

★M/s Indusind Bank Ltd. Vehicle for Sale "As is where Condition" through Open Auction Construction Equipment JCB BHL - TS15FG8990, TS15FG9796. Ph: 9959454269. NT-338985

### OLD AGE HOME



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326901

### PLOT FOR SALE



★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

### PLOT FOR SALE

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

★450 Square Yards, 45 Lakhs 45 Months Monthly (1) Lakh (0)% Interest, (0)% Down Payment, DTCP & RERA Approved Final Layout @ Shadnagar. 9949695027. NT-326927

### DTP ఆపరేటర్లు కావలెను

★క్వార్క్, ఫొటోషాప్‌తో తెలుగు DTP చేయుటకు ఫుల్ టైం/పార్ట్ టైం, ఆసక్తికరమైన జీతం. Contact: 9848997085. NT-MBNR

### CHANGE OF NAME

★I, MAILARAM MAMATHA, W/o. Mailaram Bala Krishna, D/o. Perumalla Balaraju, R/o. H.No. 5-4-33/3, Plot No. 46 W/P, Kamalanagar, Road No 1, Near Rathanadeep Backside, Vanasthalipuram, Hayathnagar, Rangareddy District, Telangana-500 070. Changed My Name as "PERUMALLA MAMATHA". NT-337716

★I, VELTHURI KRISHNAIAH, S/o. Late V.Sailu, R/o. H.No. 3-14-32/8/A, Subodaya Colony, Road No. 4, Near Vijaya Durga Temple, Vanasthalipuram, R.R.District, Hyderabad-500 070, Telangana State. Changed My Name from VELTHURI KRISHNA to VELTHURI KRISHNAIAH. NT-336627

### CHANGE OF NAME

★I, BHUPENDRA AMRUTLAL DESAI, S/o. Amritlal Mohanlal Desai, R/o. 1-8-55/1, Flat No. 401, P.G. Road, Paradise, Secunderabad, Hyd, TG-003. Change My Name as "BHUPENDRA AMRITLAL DESAI". NT-337764

★I, NUNNA SITA RIMIAH, S/o. Sri Rama Venkata Narasimha Rao Nunna, R/o. 8-15-3, Kandukuri Veeresa Lingam Street, Main Road, Rajahmundry, AP-533 101. Change My Name as "NUNNA SITA RAMAYYA". NT-337764

### LOST

★I, S.RAHMATULLA, S/o. Late Syed Akber, Present R/o. H.No. 13-3-581, Imampura, Janab Galli, Jiyaguda, Asifnagar, Hyderabad-500 006, Telangana. Lost My Sale Deed Document No. 2444/1988 travelling from Asifnagar to Pedda Amberpet on 15/10/2024. If anyone found, please Contact: 8309570836. NT-Rajesh

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205